# స్త్రీ నిధి రుణాల లావాదేవీలు పూర్తిగా డిజిటల్ పద్ధతిలోనే జరగాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. శ్రీజ
- నూరు శాతం రుణ రికవరీ లక్ష్యంగా సెర్ప్, మెప్మా, స్త్రీ నిధి సిబ్బంది పనిచేయాలి
- స్త్రీ నిధి కమిటీ సమావేశాన్ని నిర్వహించిన అదనపు కలెక్టర్



2 లో...

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
బుధవారం | 29 | జులై | 2026 | పేజీలు : 6






## ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని...

# ఆరుతడి పంటలను సాగు చేపట్టాలి

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

- రఘునాథపాలెం రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ దివాకర
- రైతులకు నష్టం జరగకుండా ముందస్తు అవగాహన కార్యక్రమాలు
- వ్యవసాయ శాఖ శాస్త్రవేత్తలు సూచించిన రైతులు పంటలనే సాగు చేయాలి

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి**

రైతులకు శాస్త్రీయ వ్యవసాయ విజ్ఞానాన్ని చేరవేయడంలో "రైతు నేస్తం" కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తోందని వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవతో నిర్వహిస్తున్న 'రైతు నేస్తం' 100వ ఎపిసోడ్ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ రఘునాథ పాలెం మండలంలోని రైతు వేదికలో పాల్గొని, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు అందించిన శాస్త్రీయ వ్యవసాయ సూచనలను వీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి రైతులకు పలు సూచనలు చేశారు. ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలను రైతులు సాగు చేయాలని అన్నారు. రైతులకు ఎరువులు సకాలంలో అందించేందుకు ప్రభుత్వం ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. పంటల వైవిధ్యీకరణకు ప్రాధాన్యత ఇస్తూ ఉద్యాన పంటలు, ఆయిల్ పామ్ సాగును మరింత విస్తరించాలని పిలుపునిచ్చారు. ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులు మంచి ఆదాయం పొందుతున్నారని, ఆయిల్ పామ్ తోటల్లో

మిగతా 2 లో...

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగి సంరక్షణకు అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలి




### జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

- ఓపీ నిర్వహణకు ప్రామాణిక విధానాలు ( ఎస్ ఓ పి ) తప్పని సరిగా అమలు చేయాలి
- ఆసుపత్రి, మెడికల్ కళాశాల ఖాళీల భర్తీకి ప్రత్యేక కార్యా చరణ ప్రణాళిక రూపొందించాలి
- ఆసుపత్రి నిర్వహణ, వైద్య సేవలపై సమీక్షించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి** ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగి సంరక్షణ (పేషెంట్ కేర్)కు అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలని, ఆసుపత్రి నిర్వహణలో సమస్యలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారాలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. ఖమ్మం ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి సమావేశ మందిరంలో వైద్య అధికారులతో ఆసుపత్రి నిర్వహణ, ఎదురవుతున్న సమస్యలు, వైద్య సేవల నాణ్యత, పేషెంట్ కేర్ అంశాలపై జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పారస్ కుమార్ లతో కలిసి సమీక్షించారు.ఈ సందర్భంగా

మిగతా 2 లో...

## వృద్ధాప్య పెన్షన్ కోసం..

# న(ర )డక యాతన

- ఏనెకుంట తండా నుంచి కాకరవాయి మినీ బ్యాంకుకు మూడు కిలోమీటర్ల పాదయాత్ర..
- 90 ఏళ్ల వృద్ధ దంపతుల దయనీయ స్థితి చూసి పత్రికా విలేకరి కంటతడి..
- మానవత్వాన్ని ప్రశ్నిస్తున్న వృద్ధుల అవస్థలు..
- ఇంటి వద్దే పెన్షన్ అందించాలని గ్రామస్థుల విజ్ఞప్తి..



2 లో...

# నేరాల చేధనలో మరింత కీలకమైన బాధ్యతలు నిర్వర్తించాలి

### పోలీస్ కమిషనర్



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి** నేరాల గుర్తింపు విషయంలో సెంట్రల్ క్రైమ్ స్టేషన్ మరింత సమర్ధవంతంగా పని చేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచించారు. మంగళవారం నగరంలోని సెంట్రల్ క్రైమ్ స్టేషన్‌ను సందర్శించిన పోలీస్ కమిషనర్..నేరాలు, దొంగతనాలు, దోపిడీలు తదితరాలను గుర్తించడంలో దర్యాప్తు అధికారులకు అందిస్తున్న సహాయాన్ని, పాత నేరస్థుల కదలికలకు సంబంధించి ముందస్తు సమాచార సేకరణలో సీసీఎస్ పోలీసుల పనితీరును స్వయంగా పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ నేరాల ఛేదనలో కీలకంగా వ్యవహరించే సీసీఎస్‌ను పటిష్ఠ పరిచేందుకు అవసరమైన చర్యలు చేపడతామన్నారు. అంతేకాక ప్రాపర్టీ రికవరీపై

మిగతా 2 లో...

## స్త్రీ నిధి రుణాల లావాదేవీలు పూర్తిగా డిజిటల్ పద్ధతిలోనే జరగాలి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** మహిళా సంఘాల సభ్యులు ఆర్థికంగా అభివృద్ధి చెంది, తమ ఆదాయాన్ని పెంచుకునేలా సకాలంలో రుణాలను అందిస్తూ, నూరు శాతం రికవరీ సాధించేలా స్త్రీ నిధి, సెర్ప్, మెప్మా సిబ్బంది పూర్తి సమన్వయంతో పనిచేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన స్త్రీ నిధి కమిటీ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో సిబ్బంది మధ్య ఎలాంటి సమన్వయ లోపం లేకుండా పరస్పరం అందుబాటులో ఉంటూ మహిళా సంఘాలను బలోపేతం చేయాలని అన్నారు. రుణాల పంపిణీ, రికవరీ ప్రక్రియలో వెనుకబడిన సిబ్బంది పనితీరును అదనపు కలెక్టర్ సమీక్షించారు. క్షేత్రస్థాయి సమస్యలను అడిగి తెలుసుకుని, వాటిని త్వరితగతిన పరిష్కరించి నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని ఆదేశించారు. వచ్చే నెల నాటికి రికవరీ శాతం ఖచ్చితంగా 60 శాతానికి చేరాలని, రాబోయే సమావేశంలో ప్రగతిని తానే స్వయంగా సమీక్షిస్తానని అన్నారు.

### ››› మన స్త్రీ నిధి' యాప్ ద్వారానే రికవరీ

స్త్రీ నిధి రుణ రికవరీ ప్రక్రియ మరింత పారదర్శకంగా, వేగంగా సాగడానికి మరియు నిధులు ఎక్కడా దుర్వినియోగం కాకుండా ఉండేందుకు రికవరీ మొత్తాన్ని పూర్తిగా 'మన స్త్రీ నిధి' యాప్ ద్వారానే సేకరించాలని ఆదేశించారు. యాప్‌పై ప్రతి ఎస్.హెచ్.జి మహిళకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ఇందుకోసం పట్టణాలలో వార్డుల వారీగా, గ్రామాల్లో వీఓ ల వారీగా ప్రత్యేక సమావేశాలు నిర్వహించి, మహిళల మొబైల్స్‌లో యాప్ డౌన్‌లోడ్ చేయించి, రికవరీ చేసే విధానాన్ని డెమో పద్ధతిలో వివరంగా వివరించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ సమావేశంలో డీఆర్‌డీఓ శ్రీరామ్ మాట్లాడుతూ, గ్రామ సంఘాల్లో స్త్రీ నిధి రికవరీ నిధులను సొంతానికి వాడుకుంటూ దుర్వినియోగానికి పాల్పడిన వీఓఏ (VOA)లపై చట్టపరమైన కఠిన క్రిమినల్ చర్యలు తీసుకోవడానికి రికార్డులను సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ సమీక్షా సమావేశంలో మెప్మా పీడీ, స్త్రీ నిధి రీజనల్ మేనేజర్ జి.రవీందర్ నాయక్, మెప్మా డీఎంసీ, ఏడీఎంసీ, టీఎంసీ, ఐదు టీఎల్ఎఫ్ మెప్మా సిబ్బంది, 20 మండలాల ఏపీఎంలు, స్త్రీ నిధి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నేరాల ఛేదనలో మరింత కీలకమైన భాద్యతలు నిర్వర్తించాలి

(మొదటి పేజీ తరువాయి...)

సీసీఎస్ పోలీసులు ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. వివిధ రకాలైన నేరాల అదుపునకు అందుబాటులో ఉన్న ఆధునిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడం ద్వారా సత్ఫలితాలు వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. దర్యాప్తు వేగవంతం చేయడానికి క్రైమ్ బృందాల ఏర్పాటుపై దృష్టి పెట్టాలని ఆదేశించారు.

## ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని
# ఆరుతడి పంటలను సాగు చేపట్టాలి

(మొదటి పేజీ తరువాయి...)

జాజి, మిరియాలు, కోకో వంటి అంతర పంటలను సాగు చేసి అదనపు ఆదాయం పొందవచ్చని వివరించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నీటి యాజమాన్యం, సమగ్ర పంట సంరక్షణ పద్ధతులను రైతులు అవలంబించాలని సూచించారు. భూగర్భ జలాల స్థితిని ప్రతిరోజూ రైతులకు తెలియజేసి, ఆ సమాచారాన్ని వ్యవసాయ ప్రణాళికలో వినియోగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆనతరం రైతు వేదిక లో ఏర్పాటు చేసిన విత్తన మేళా ను కలెక్టర్ దివాకర టిఎస్ పరిశీలించారు. అక్కడ రైతులకు ప్రస్తుత పరిస్థితులు, ప్రత్యామ్నాయ పంటల సాగు, ఎల్ నినో ప్రభావం వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ.ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు సంప్రదాయ పద్ధతులకు మాత్రమే పరిమితం కాకుండా శాస్త్రీయ విధానాలను అనుసరించాలని సూచించారు. రైతులకు



నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడమే ప్రభుత్వ లక్ష్యమని, అందుకే జిల్లాలో అన్ని మండలాల్లో సమావేశాలు నిర్వహించి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. రైతులు వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తల సూచనల మేరకు స్వల్పకాలిక, తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. రైతులు ఆరుతడి పంటలతో పాటు ఉద్యాన పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. ఇటీవల కొన్ని ప్రాంతాల్లో వర్షాలు కురిసినప్పటికీ మొత్తం వర్షాకాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం అవసరమన్నారు. వర్షాలు కురుస్తున్నాయని భావించి నీటిని పూర్తిగా సాగుకు విడుదల చేస్తే, తరువాతి దశలో వర్షాలు తగ్గిన పరిస్థితిలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంటుందని తెలిపారు. వాతావరణ శాఖ సమాచారం ప్రకారం ఈ ఏడాది సాధారణం కంటే వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని, ఇప్పటికే జిల్లాలో వర్షపాతం గణనీయంగా తగ్గిందని పేర్కొన్నారు. గత అనుభవాల కంటే భిన్నమైన పరిస్థితులు నెలకొన్నందున రైతులు ఆలోచించి పంటల ఎంపిక చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం ప్రాజెక్టుల్లో నీటి నిల్వలను తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని దశలవారీగా వినియోగిస్తూ ఉన్నామని, ఇరిగేషన్ శాఖతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ రైతులకు సాధ్యమైనంత మేర సహకారం అందిస్తామని తెలిపారు. వాతావరణ శాఖ అంచనాలు, నీటి లభ్యత, వ్యవసాయ శాఖ అధికారుల సూచనలను అనుసరించి పంటల సాగు చేపడితే రైతులు తక్కువ పెట్టుబడితో మెరుగైన దిగుబడులు, అధిక ఆదాయం పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తీరణ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాప్య పెన్షన్ కోసం న(ర)డక యాతన

**తిరుమలాయపాలెం, ప్రజాజ్యోతి** సమాజంలో ఎన్నో సంఘటనలు చూస్తూ వార్తలు రాసే ఓ పత్రికా విలేకరికి కూడా కంటతడి పెట్టించిన ఘటన ఇది. తిరుమలాయపాలెం మండలం ఏనెకుంట తండాకు చెందిన సుమారు 90 ఏళ్ల వృద్ధ దంపతులు, వృద్ధాప్య పెన్షన్ తీసుకోవడానికి కాకరవాయి మినీ బ్యాంకు వరకు దాదాపు మూడు కిలోమీటర్లు చేతికర్రల ఆధారంగా కాలినడకన వస్తున్న దృశ్యం చూసిన ప్రతి ఒక్కరి హృదయాన్ని కదిలించింది. వృద్ధాప్యంతో శరీరం సహకరించకపోయినా, అడుగు తీసి అడుగు వేయడానికి కూడా ఇబ్బంది పడుతూ ఒకరికి ఒకరు ఆసరాగా నడుస్తున్న ఈ దంపతులను చూసిన స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. అక్కడే ఉన్న పత్రికా విలేకరి కూడా వారి బాధను చూసి భావోద్వేగానికి లోనై కంటతడి పెట్టుకున్నాడు. ప్రభుత్వం వృద్ధుల సంక్షేమం కోసం పెన్షన్ అందిస్తున్నా, ఆ పెన్షన్ తీసుకోవడానికి ఇలాంటి కష్టాలు పడాల్సి రావడం బాధాకరమని గ్రామస్థులు అంటున్నారు. ఏనెకుంట తండాలో మినీ బ్యాంకు లేకపోవడంతో కాకరవాయికి రావడం తప్ప మరో మార్గం లేదని వృద్ధులు వాపోతున్నారు. వృద్ధులు, వికలాంగులు, మంచానికే పరిమితమైన వారికి ఇంటి వద్దే బయోమెట్రిక్ ద్వారా పెన్షన్ అందించే విధానాన్ని అమలు చేయాలని ప్రజలు కోరుతున్నారు. వృద్ధులకు పెన్షన్ ఒక హక్కు కావాలి కానీ, నడక యాతన కాకూడదని వారు అభిప్రాయపడుతున్నారు. ఈ హృదయవిదారక దృశ్యం అధికారుల దృష్టికి వెళ్లి, ఇకపై ఏ వృద్ధుడూ పెన్షన్ కోసం ఇలాంటి బాధలు పడకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు. "సంక్షేమ పథకాల అసలు లక్ష్యం లబ్ధిదారుడి వద్దకే చేరడం కావాలి" అని ప్రజలు కోరుతున్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగి సంరక్షణకు అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలి

(మొదటి పేజీ తరువాయి...)

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఓపీ నిర్వహణకు అవసరమైన ప్రామాణిక విధానాలు (ఎస్ఓపీ) తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశించారు. రోగుల అవసరాలకు అనుగుణంగా మందులు, ఇతర వైద్య సామగ్రిని నిరంతరం అందుబాటులో ఉంచాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న రోగులకు ఏ మందునూ ప్రైవేటుగా కొనుగోలు చేయాలని సూచించకూడదని స్పష్టం చేశారు. ఆసుపత్రిలో రోగి సంరక్షణకు అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రస్తుతం ఉన్న సమస్యలను మళ్లీ తలెత్తకుండా శాశ్వతంగా పరిష్కరించాలని సూచించారు. పార్కింగ్, సీసీ కెమెరాల ఏర్పాటు, ఇతర మౌళిక సదుపాయాల కల్పన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మెడికల్ కళాశాలలో ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్ల ఖాళీలపై ప్రత్యేక నివేదిక సమర్పించాలని సూచించారు. ప్రభుత్వ అనుమతి లభించిన పోస్టులను ఔట్‌సోర్సింగ్ ద్వారా వెంటనే భర్తీ చేయాలని, దరఖాస్తులు రాకపోతే వైద్యులు తమ వృత్తిపరమైన పరిచయాలు, స్నేహితుల వర్గం, నెట్‌వర్క్‌ను వినియోగించి అర్హులైన అభ్యర్థులను తీసుకువచ్చి పోస్టులు భర్తీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం అనుమతి ఇచ్చిన పోస్టులు భర్తీ కాకపోవడం మన వైఫల్యంగా పరిగణించాల్సి ఉంటుందని అన్నారు. వైద్యులు కేవలం వైద్య సేవలకే పరిమితం కాకుండా సమర్థవంతమైన పరిపాలకులుగా కూడా వ్యవహరించాలని, సమస్యలను గుర్తించడమే కాకుండా పరిష్కారాలను సృష్టించే దిశగా పనిచేయాలని సూచించారు. తన గత సేవాకాలంలో వైద్యులు తమ నెట్‌వర్క్ ద్వారా హనుమకొండ నుంచి ములుగు వరకు వైద్యులను తీసుకువచ్చి సేవలు అందించిన అనుభవాన్ని వివరించారు. ఆసుపత్రి, మెడికల్ కళాశాలలో మొత్తం ఎన్ని ఖాళీలు ఉన్నాయో, వాటిలో ఎన్ని పోస్టులకు ఔట్‌సోర్సింగ్ ద్వారా భర్తీ చేసేందుకు అనుమతి లభించిందో, ఎన్ని పోస్టులకు అనుమతి లేదో, అనుమతి ఉన్నప్పటికీ ఎందుకు భర్తీ కాలేదో పూర్తి వివరాలతో నివేదిక సిద్ధం చేయాలని ఆదేశించారు. ఇదే నివేదికలో పారా మెడికల్ సిబ్బంది ఖాళీల వివరాలను కూడా చేర్చి, అన్ని ఖాళీల భర్తీకి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సమర్పించాలని సూచించారు. ఆసుపత్రి భద్రతను మరింత బలోపేతం చేసేందుకు 8 లక్షలతో మంజూరు చేసిన భద్రతా పనులను వెంటనే ప్రారంభించి త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. వైద్యులు, సిబ్బంది హాజరును బయోమెట్రిక్ విధానంలో నమోదు చేయాలని, ఆస్పత్రిలో మంజూరైన నిధులతో పూర్తి స్థాయిలో పనులు చేపట్టాలని సూచించారు. ఆసుపత్రిలోని ప్రతి వార్డు, ప్రతి గదిని పరిశీలించి పైకప్పుల లీకేజీలు సహా అవసరమైన మరమ్మతులను అంచనా వేసి, రోగి సంరక్షణకు ప్రాధాన్యతనిస్తూ చేపట్టాల్సిన సివిల్ పనుల ప్రతిపాదనలు అంచనాలతో సహా ఆగస్టు 10వ తేదీలోగా సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రికి అవసరమైన వైద్య పరికరాలు, ఇతర సామగ్రి



కొనుగోళ్ల కోసం సరఫరాదారుల ఎంపానెల్‌మెంట్‌ను పారదర్శకంగా నిర్వహించాలని, అవసరమైన వస్తువులు, ధరలు, ఎంపానెల్‌మెంట్‌కు సంబంధించిన పూర్తి రికార్డులు నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ నిధులను అత్యంత బాధ్యతా యుతంగా, సమర్థవంతంగా వినియోగించాలని ఆదేశించారు. ఆసుపత్రి భద్రతా సిబ్బంది తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని, అవసరమైతే పోలీసు శాఖ సహకారం తీసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆసుపత్రిలోని ఓపీ విభాగం, వార్డులు,



ఐసీయూ, మాతా శిశు ఆరోగ్య కేంద్రంలోని విభాగాలను పరిశీలించి రోగులకు అందుతున్న వైద్య సేవలను తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.నరేందర్, ప్రభుత్వ మెడికల్ కళాశాల పర్యవేక్షకులు డా.డా.రాజేశ్వర రావు, వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వర రావు, ఆసుపత్రి వివిధ విభాగాల వైద్యాధికారులు, వైద్యులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించండి

- **ఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులు, ఎంపీలను కలిసిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలు**





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాల్సిన జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్కలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర నాయకులు పలువురు కేంద్ర మంత్రులను, పార్లమెంటు సభ్యులను కలిసి విజ్ఞప్తి చేశారు.జర్నలిస్టుల సమస్యలపై సోమవారం జంతర్ మంతర్ లో ధర్నా నిర్వహించిన ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్ తదితరులు మంగళవారం కేంద్ర మంత్రులు జి.కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీకి చెందిన పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, టీఆర్ ఎస్ పార్టీకి చెందిన వద్దిరాజు రవిచంద్ర తదితరులకు వినతిపత్రాలు అందజేశారు. దేశవ్యాప్తంగా జర్నలిస్టులకు ఉన్న రైల్వే రాయితీ పాస్ లను గత కోవిడ్ సందర్భంగా రద్దు చేశారని, ఈ సదుపాయాన్ని పునరుద్ధరించాలని కోరారు. దేశవ్యాప్తంగా రిటైర్డ్ జర్నలిస్టులకు పెన్షన్ సదుపాయం కల్పిస్తూ జాతీయ పెన్షన్ పథకం అమలు చేయాలని, జర్నలిస్టుల రక్షణకు పార్లమెంటులో ప్రత్యేక చట్టం చేయాలని వారు కోరారు.జర్నలిస్టులకు, సొసైటీలకు ప్రభుత్వ స్థలాలు కేటాయించే విషయం పై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును పునః సమీక్షించి జర్నలిస్టులకు ఇళ్ళస్థలాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.జర్నలిస్టులకు సంబంధించిన ఆయా సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ నేషనల్ కౌన్సిల్ సభ్యులు కుంచం శ్రీనివాస్, పర్కాల సమ్మయ్య గౌడ్,కె.రమాదేవి,పద్మనాభరావు,నాయకులు గోపాల్, మోయిజ్ పాల్గొన్నారు.

## బాలికలకు షీ టీం-భరోసా కేంద్రం అవగాహన కార్యక్రమం



**రఘునాథపాలెం ప్రజా జ్యోతి** రఘునాథపాలెం మండలం వేపకుంట్ల గ్రామంలో మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో బాలల మహిళ సహాయక కేంద్రం భరోస పోలీస్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలోనే భరోసా టీం సభ్యులు ఏ సంధ్య , లలిత , పావని , వేపకుంట్ల పాఠశాల నందు ఫోక్స.. చట్టం.. సైబర్ నేరాల గురించి పిల్లలకు తెలియజేశారు గుడ్ సర్చ్, బ్యాడ్కర్స్, గురించి పిల్లలకు అవగాహన కల్పించారు. సైబర్ నేరాలు, బాల్య వివాహాల నివారణ, పోక్సో చట్టం అంశాలపై విద్యార్థినులకు సమగ్రంగా వివరించారు. పాఠశాల పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా లేదా ఎలాంటి భద్రతా సమస్యలు ఎదురైనా వెంటనే ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలోపాఠశాల ప్రధానోపాధ్యాయులు గాయత్రి మేడం, ఉపాధ్యాయులు రమాదేవి, సోమ్లా, రమేష్, మల్లికార్జున రావు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా శిశు గృహాన్ని సందర్శించిన న్యాయ సేవా సంస్థ కార్యదర్శి పి దేవి మానస



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం జిల్లా న్యాయ సేవా సంస్థ (డీఎల్ఎస్ఏ) కార్యదర్శి పి. దేవి మానస జిల్లా శిశు గృహాన్ని సందర్శించి అక్కడ పిల్లలకు అందిస్తున్న వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా పిల్లలతో ఆప్యాయంగా ముచ్చటించి వారి విద్య, ఆరోగ్యం,ఆహారం,నివాసం,పరిశుభ్రత, వైద్య సదుపాయాలు, భద్రత తదితర అంశాలపై ఆరా తీశారు.శిశుగృహ నిర్వాహకులతో మాట్లాడిన కార్యదర్శి, పిల్లల సమగ్ర వికాసానికి విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, పుస్తక పఠనం,చిత్రలేఖనం, సంగీతం వంటి వినోదాత్మక, సృజనాత్మక కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలని సూచించారు.పిల్లల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, సామాజిక నైపుణ్యాలు పెంపొందేలా అనుకూల వాతావరణాన్ని కల్పించాలని తెలిపారు.అదేవిధంగా ప్రతి చిన్నారికి ప్రేమాభిమానాలతో కూడిన సంరక్షణ అందించడంతో పాటు, వారి హక్కులను పరిరక్షిస్తూ బాలల సంక్షేమానికి సంబంధించిన అన్ని నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు.

## సింగరేణి మండలంలో హౌసింగ్ పీడీ పర్యటన

**కారేపల్లి ,జూలై 28, ప్రజా జ్యోతి:** సింగరేణి మండలంలో హౌసింగ్ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ (పీడీ) శ్రీనివాస్ మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా సింగరేణి మండలానికి ప్రభుత్వం నూతన తహసీల్దార్ కార్యాలయ భవనాన్ని మంజూరు చేసిన నేపథ్యంలో ప్రతిపాదిత నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు.స్థానిక హౌసింగ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (డీఈఈ) జాగ్రం, హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్లు (ఏఈలు)తో కలిసి నిర్మాణ స్థలాన్ని సందర్శించి, భవన నిర్మాణానికి సంబంధించిన ప్రణాళికలు, సౌకర్యాలను పరిశీలించారు. ఈ నూతన తహసీల్దార్ కార్యాలయ భవన నిర్మాణానికి ప్రభుత్వం రూ.2.25 కోట్లు మంజూరు చేసినట్లు అధికారులు తెలిపారు.అనంతరం మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన పీడీ శ్రీనివాస్ పనుల నాణ్యత, పురోగతిపై అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా నిర్మాణ పనులను పూర్తి చేసి లబ్ధిదారులకు ఇళ్లను అందజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి వి. వెంకటేశ్వర్లు , ఎంపీడీఓబి .పద్మ, ఎంపీఓ ఎం. రవీంద్ర ప్రసాద్, హౌసింగ్ ఏఈలు బి .నాగేంద్ర , బి.స్వప్న తదితరులు పాల్గొన్నారు.



## సైబర్ సెక్యూరిటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు ఇంటర్న్షిప్ అవకాశాలపై అవగాహన కార్యక్రమం




**మధిర ప్రజా జ్యోతి** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, లో కెరీర్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో, హనీవెల్ మల్టీ నేషనల్ కంపెనీ మరియు భారత్ కేర్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో, కమిషనరేట్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ సమన్వయంతో సైబర్ సెక్యూరిటీ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏ ఐ) అంశాలపై అవగాహన కార్యక్రమం మంగళ వారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆగస్టు నెలలో నిర్వహించనున్న సర్టిఫికెట్ కోర్సు, దాని ప్రాముఖ్యత, కోర్సులో బోధించనున్న అంశాలు, అలాగే కోర్సు పూర్తిచేసిన విద్యార్థులకు లభించే ఇంటర్న్షిప్ మరియు ఉపాధి అవకాశాల గురించి ప్రధాన వక్త, సీనియర్ కోఆర్డినేటర్ వేకనూరి నాగసాయి విద్యార్థులకు సవివరంగా వివరించారు. ఈ కోర్సు ద్వారా విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకొని భవిష్యత్తులో మెరుగైన ఉద్యోగ అవకాశాలను పొందవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమానికి సభాధ్యక్షత వహించిన కళాశాల వైస్ ప్రిన్సిపాల్, కెరీర్ గైడెన్స్ కమిటీ సభ్యురాలు జి. అరుణ మాట్లాడుతూ, నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని నైపుణ్యాలను పెంపొందించుకోవడం ఎంతో అవసరమని, ఇటువంటి సర్టిఫికెట్ కోర్సులను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కెరీర్ గైడెన్స్ సెల్ కోఆర్డినేటర్ డా. ఎస్. ఇందిర మాట్లాడుతూ, ఈ కోర్సు ద్వారా విద్యార్థులకు పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాలు, ఇంటర్న్షిప్ అవకాశాలు లభిస్తాయని, విద్యార్థులు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని కోరారు. కెరీర్ గైడెన్స్ సెల్ కమిటీ సభ్యురాలు, కామర్స్ అధ్యాపకురాలు డా. పి. సుజాత మాట్లాడుతూ, సాంకేతిక విద్యతో పాటు సైబర్ భద్రతపై అవగాహన ప్రతి విద్యార్థికి అవసరమని, ఈ కార్యక్రమం వారి భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.ఈ అవగాహన కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులతో పాటు అధ్యాపకులు మరియు అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మసిస్ట్ పోస్టుల భర్తీకి జూలై 30న వాక్-ఇన్ ఇంటర్వ్యూ

- **ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ నరేందర్**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి,ఖమ్మంలో ఔట్సోర్సింగ్ విధానంలో ఫార్మసిస్ట్ పోస్టుల భర్తీ కోసం జూలై 30న ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, ఖమ్మంలోని మెడికల్ సూపరింటెండెంట్ ఛాంబర్ లో వాక్-ఇన్ ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్లు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ నరేందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.డిప్లొమా ఇన్ ఫార్మసీ (డి.ఫార్మసీ) లేదా బ్యాచిలర్ ఆఫ్ ఫార్మసీ (బి.ఫార్మసీ) అర్హత కలిగిన ఆసక్తి గల అభ్యర్థులు తమ విద్యార్హతలకు సంబంధించిన విద్యార్హతల సర్టిఫికెట్ లతో నిర్ణీత సమయంలో ఇంటర్వ్యూకు హాజరు కావాలని మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ నరేందర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## విద్యార్థులకు స్టీల్ ప్లేట్స్ బహుకరణ



**మధిర ప్రజా జ్యోతి** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులకు వనమా ట్రస్ట్ చైర్మన్ వనమా సూరి ఆధ్వర్యంలో స్టీల్ ప్లేట్లు బహుకరించడం జరిగింది. ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన సి యం బ్రేక్ ఫాస్ట్ కార్యక్రమానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులకు ప్లేట్స్ అవసరమైన సందర్భాన్ని కళాశాల ప్రిన్సిపాల్ జి శంకర్ మరియు అధ్యాపక బృందం వనమా సూరి దృష్టికి తీసుకురాగా సూరి వెంటనే స్పందించి తమ వనమా ట్రస్ట్ ద్వారా వారికి స్టీల్ ప్లేట్లు బహుకరించడం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ జి.శంకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి వనమా ట్రస్ట్ చైర్మన్ వనమా సూరి, మధిర మున్సిపల్ వైస్ చైర్మన్ కోనా ధని కుమార్, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చారుగుండ్ల నరసింహమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి కాజా చక్రధర్ రావు, కోశాధికారి చెడే రామ కోటేశ్వరరావు, ప్రచార కార్యదర్శి నేరెళ్ల శ్రీనివాసరావు, వేములపల్లి ప్రసాద్ మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు.ఈ సందర్భంగా మధిర మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు చారుగుండ్ల నరసింహమూర్తి ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం అత్యధిక మార్కులు సాధించిన అన్ని గ్రూపుల విద్యార్థిని, విద్యార్థులకు జిప్ ఫైల్స్ అందించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందం ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన వనమా సూరి, కోనా ధని కుమార్, చారుగుండ్ల నరసింహమూర్తిలను శాలవాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

## బానోతు లక్ష్మి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



**కామేపల్లి ప్రజా జ్యోతి జూలై 28** కామేపల్లి మండలం బర్లగూడెం గ్రామానికి చెందిన ఆశా వర్కర్ భానుతులక్ష్మి ఈ రోజు 28 తారీకు ఉదయం మరణించడం పట్ల సిఐటియు కామేపల్లి మండల కమిటీ నివాళులర్పిస్తూ తన ఆత్మకు శాంతి చేకూరాలని ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ బాదావత్ శ్రీను జిల్లా నాయకులు నరేందర్ ఆశా వర్కర్ యూనియన్ మండల అధ్యక్షుడు కార్యదర్శులు బుజ్జి కుర్రా నీల మాట్లాడుతూ ఆశా వర్కర్ అయిన లక్ష్మి మొదటి నుండి ఈ గ్రామంలో ప్రజలకు సేవ చేయడంలో నుండి పనిచేశారు ఆమె ఈరోజు మరణించడం తో లక్ష్మికి ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారు వారిది నిరుపేద కుటుంబం వారు చాలిచాలని వేతనంతో పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు వారికి ప్రభుత్వపరంగా అన్ని రకాల సహాయ సహకారాలు అందించాలని మరియు వారి కుమారుడికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని సిఐటియు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మంగతాయి కోటమ్మ నీలా కాంతి సుజాత లక్ష్మి నివాళులర్పించారు.

## ఉపాధ్యాయులకు ఈయల్స్ మంజూరు చేయాలి

- **టీఎస్ యుటిఎఫ్ బోనకల్ మండల శాఖ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి కి వినతిపత్రం**



**బోనకల్, జులై 28(ప్రజా జ్యోతి):** 2025 వేసవి కాలంలో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు ఈయల్స్ మంజూరు చేయాలని, సెలవు కాలములో పంచాయతీ ఎన్నికల విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు సిసియల్స్ మంజూరు చేయాలని, జన గణన విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు ఇయల్స్ మంజూరు చేయాలని, సమన్వయ సమావేశం ఏర్పాటు చేయాలని కోరుతూ మంగళవారం నాడు టియస్ యు టి ఎఫ్ బోనకల్ మండల శాఖ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు రామకృష్ణ , జిల్లా నాయకులు సద్దా బాబు,మండల అధ్యక్షులు చిన్న రంగారావు,మండల కోశాధికారి పి.నరసింహారావు, మండల ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ జల్లా. కోటయ్య, సోషల్ మీడియా కన్వీనర్ నరేంద్రసింహ, కార్యదర్శులు వి.రామారావు,యు.గంగాభవాని, రేఖం శ్రీను,డి.అనిత, నసీమా, అరుణ కుమారి, రాజ వేణు, యన్ .వెంకటేశ్వర్లు శ్రీలక్ష్మి, అంజమ్మ, ప్రశాంత్, ఉషా కిరణ్, విజయలక్ష్మి,, రామకృష్ణమ్మ , సుధా పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్య పరిష్కరించాలని రోడ్డుపై బైఠాయించిన వినియోగదారులు

**కారేపల్లి, జూలై 28, ప్రజా జ్యోతి:** తరచుగా విద్యుత్ ప్రసారం నిలిచిపోవడంతో ఆగ్రహించిన ప్రజలు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టిన సంఘటన మంగళవారం సింగరేణి మండలంలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని భాగ్యనగర్ తండా గ్రామంలో స్థల దాత సహాయంతో అధికారులు విద్యుత్ సబ్ స్టేషన్‌ను నిర్మించారు. ఆనాడు స్థల దాతకు అధికారులు ఇచ్చిన హామీని ఇంత వరకు అమలు చేయకపోవడంతో ఆగ్రహించిన ఆమె తరచుగా సబ్ స్టేషన్ లోకి చొరబడి విద్యుత్ ప్రసారాన్ని నిలిపివేస్తుంది. దీంతో కరెంట్ లేక ఇబ్బందులు పడుతున్న సబ్ స్టేషన్ పరిధిలో గల గ్రామాల ప్రజలు స్థానిక సర్పంచులు బానోతు హీరాలాల్ , దారావత్ హేమలతతో కలిసి ఇల్లెందు – కారేపల్లి ప్రధాన రహదారిపై ధర్నా చేపట్టారు.సుమారు రెండు గంటల పాటు జరిగిన ఆందోళనతో ఇరువైపులా భారీగా వాహనాలు నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న తాసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు, సీఐ నూనావత్ సాగర్, ఎస్ఐ బైరు గోపి విద్యుత్ అధికారులతో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని ఆందోళనకారులతో చర్చించి విరమింపజేశారు. అనంతరం విద్యుత్ సబ్ స్టేషన్ నుండి కరెంట్ సరఫరాను పునరుద్ధరించారు.



# ఆరోగ్యశ్రీ పేరుతో దోపిడీ

- **వైద్య నిర్లక్ష్యంతో ప్రాణం బలి**
- **వశిష్ట ఆస్పత్రిపై బాధిత కుటుంబం తీవ్ర ఆరోపణలు**







**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచిత వైద్యం అందిస్తామని చెప్పి రోగి నుంచి డబ్బులు వసూలు చేయడమే కాకుండా,అత్యవసర పరిస్థితిలో సరైన వైద్య సేవలు అందించకపోవడం వల్ల ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడని బాధిత కు టుంబం తీవ్ర ఆరోపణలు చేస్తోంది. ఈ ఘటన ఖమ్మం నగరంలోని వశిష్ట మల్టీ స్పెషాలిటీ క్రిటికల్ కేర్ ఆస్పత్రిలో చోటుచేసుకుందని బాధితులు పేర్కొన్నారు.బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం రూరల్ మండలం తల్లంపాడు గ్రామంలోని నరసింహపురానికి చెందిన మిరియాల కొండలరావు (60) వెన్నెముకలో C5, C6 ఎముకలు పెరగడంతో శస్త్రచికిత్స కోసం ఈ ఏడాది మే 30న వశిష్ట ఆస్పత్రిలో చేరారు. జూన్ 3న న్యూరో సర్జన్ డాక్టర్ పి. నాగేంద్ర శస్త్రచికిత్స నిర్వహించగా, జూన్ 11న ఆరోగ్యశ్రీ కింద డిశ్చార్జ్ చేశారు.అయితే అదే రోజు సాయంత్రం కొండలరావు ఆరోగ్యం ఒక్కసారిగా విషమించిందని,అత్యవసర వైద్య సేవలు అవసరమైన సమయంలో సంబంధిత నిపుణులైన వైద్యులు అందుబాటులో లేకపోవడంతో పరిస్థితి మరింత దిగజారిందని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఊపిరితిత్తుల్లో ద్రవం అధికంగా చేరినప్పటికీ పల్మనాలజీ వైద్యుడు లేకపోవడం వల్ల సకాలంలో చికిత్స అందలేదని వారు వాపోయారు.దీంతో రోగి కుమారుడు మిరియాల నాగేశ్వరరావు వెంటనే మమత ఆస్పత్రికి తరలించగా, అక్కడి వైద్యులు అత్యవసర చికిత్స అందించినప్పటికీ పరిస్థితి అదుపులోకి రాక జూన్ 22న కొండలరావు మృతి చెందినట్లు తెలిపారు.ఇది సహజ మరణం కాదు వైద్య నిర్లక్ష్యమే కారణం అంటూ బాధిత కుటుంబం ఆవేదన వ్యక్తం చేస్తోంది. తండ్రి మృతికి కారణమైన వశిష్ట ఆస్పత్రి యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి,జిల్లా కలెక్టర్, ఆరోగ్యశ్రీ అధికారులు, అలాగే ఖమ్మం రెండో పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.ఇంకా ఒక సంచలన ఆరోపణను కూడా కుటుంబ సభ్యులు చేశారు. ఆరోగ్యశ్రీ కింద పూర్తి ఉచిత వైద్యం అందుతుందని చెప్పి కూడా ఆస్పత్రి యాజమాన్యం రూ 20,000ను ఫోన్‌పే ద్వారా వసూలు చేసిందని ఆరోపించారు. అనంతరం ఈ విషయంపై ఆరోగ్యశ్రీ అధికారులు వివరణ కోరగా, "రోగి ఫోన్‌పే ద్వారా డబ్బులు చెల్లించి, అదే మొత్తాన్ని నగదు రూపంలో తిరిగి తీసుకున్నారు" అంటూ ఆస్పత్రి యాజమాన్యం తప్పుడు సమాధానం చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేసిందని బాధితులు ఆరోపించారు.ప్రజల ప్రాణాలతో వ్యాపారం చేస్తున్నారా?ఆరోగ్యశ్రీ వంటి ప్రజల ప్రాణాలను కాపాడే సంక్షేమ పథకాన్ని కొందరు ప్రైవేట్ ఆస్పత్రులు ఆదాయ వనరుగా మార్చుకుంటున్నారనే విమర్శలు ఈ ఘటనతో మరోసారి బలపడుతున్నాయి. అత్యవసర పరిస్థితుల్లో నిపుణులైన వైద్యులు లేకపోవడం, ఉచిత వైద్యం పేరుతో డబ్బులు వసూలు చేయడం, అనంతరం బాధ్యత నుంచి తప్పించుకునే ప్రయత్నం చేయడం వంటి ఆరోపణలు నిజమైతే ఇది అత్యంత తీవ్రమైన విషయం.ప్రభుత్వం తక్షణమే స్పందించాలి ఈ ఘటనపై జిల్లా యంత్రాంగం, ఆరోగ్యశాఖ, ఆరోగ్యశ్రీ ట్రస్ట్ సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. ఆరోపణలు నిజమని తేలితే సంబంధిత ఆస్పత్రి యాజమాన్యం,బాధ్యులైన వైద్యులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## హరితహారం కార్యక్రమం ఎంతో గొప్పది

- **ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ లింగమనేని నళిని శ్రీ**
- **ఘనంగా ప్రకృతి పరిరక్షణ దినోత్సవ వేడుకలు**



**బోనకల్, జూలై 28 (ప్రజా జ్యోతి):** హరితహారం కార్యక్రమం చేపట్టడం ఎంతో గొప్పదని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లింగమనేని నళిని శ్రీ అన్నా రు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభ జూనియర్ కళాశాలలో హరితహారం ప్రోగ్రాం ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ లింగమనేని నళిని శ్రీ మాట్లాడుతూ... ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హరితహా రం కార్యక్రమం ఎంతో గొప్పదనీ, పర్యావరణాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్య త అని, చెట్లు మనకు ప్రాణవాయువును,నీడ ,వర్షాలు, స్వచ్ఛమైన గాలి పర్యావరణ సమతుల్యతను అందిస్తాయన్నారు. అందుకే ఒక మనిషి ఒక మొక్క అనే భావనను ప్రతి ఒక్కరూ ఆచరించాలన్నారు. నేటి కాలంలో పెరుగుతున్న కాలుష్యం అడవుల నరికివేత వాతావరణ మార్పులు వంటి సమస్యలకు చెట్లు పెంపకం ఒక ముఖ్యమైన పరిష్కారం అన్నారు. ప్రతి మొక్క భావితరాలకు అమూల్యమైన సంపద అని తెలియజేశారు. ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు సేవా భావంతో సమాజానికి ఆదర్శంగా నిలవాలనీ, ఒక మొక్కను నాటి అది పెద్ద చెట్టుగా ఎదిగే వరకు జాగ్రత్తగా చూసుకోవాలని కోరారు. కళాశాల రాజనీతి ఆధ్యాపకులు జోనతాన్ బాబు మాట్లాడుతూ... ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ కి అభినందనలు తెలియజేశారు. లైబ్రరీన్ మోహన్ మాట్లాడుతూ... వాలంటీర్స్ తో స్లొగన్స్ ని చెప్పించడం జరిగింది. చెట్లు నాటుదాం – ప్రకృతిని కాపాడుదాం.

**››› పచ్చని చెట్లు - ప్రగతికి మెట్లు .....**

హరితహారం లక్ష్యాలను విజయవంతం చేయడానికి మనందరం కృషి చేద్దామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అంతోటి. తిరుపతి రావు, అధ్యాపకులు రాజేంద్ర కుమార్, లక్ష్మీకాంతం, పద్మావతి, రామకృష్ణ, రమేష్, రాజేంద్ర, ప్రియ కుమార్ రెడ్డి, మురలీకృష్ణ, శాంతి ప్రియ, యశోద, యూ డి సి మదర్ సాహెబ్, జశ్వంత్, బుజ్జమ్మ, అరుణ మరియు ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

## హాస్టల్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- **కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు సత్యనారాయణ**





**పాలేరు ఆర్.సీ జూలై 28 ప్రజా జ్యోతి** కూసుమంచి మండల కేంద్రంలోని సమీకృత సంక్షేమ హాస్టల్‌లో కెవిపిఎస్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన సర్వేలో పలు సమస్యలు వెలుగుచూశాయి. సర్వేలో పా ల్గొన్న కెవిపిఎస్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు పాపిట్ల సత్యనారాయణ మాట్ లాడుతూ హాస్టల్ భవనం శిథిలావస్థకు చేరుకుందని, గదుల పైకప్పుల నుంచి పెచ్చులు ఊడిపడుతున్నాయని తెలిపారు. విద్యుత్ వైరింగ్ పూర్తిగా దెబ్బతినడంతో విద్యార్థులు ప్రమాదకర పరిస్థితుల్లో ఉంటున్నారని అన్నారు. హాస్టల్‌లో ఉన్న ఫ్యాన్లలో అధిక భాగం మరమ్మతులకు గురై పనిచేయడం లేదని, విద్యార్థులు ఆడుకోవడానికి అవసరమైన క్రీడా సామగ్రి లేకపోవడం విచారకరమని పేర్కొన్నారు. కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమై చాలా రోజులు గడిచినా ఇప్పటి వరకు విద్యార్థులకు స్కూలు యూనిఫాంలు, దుప్పట్లు, పరుపులు పంపిణీ చేయలేదని విమర్శించారు. హాస్టల్‌లో పనిచేస్తున్న కార్మికులకు నాలుగు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడం అన్యాయమని, వెంటనే బకా యి వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.హాస్టల్‌లో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం, సంబంధిత అధికారులు తక్షణమే పరిష్కరించి విద్యార్థుల కు మెరుగైన వసతులు కల్పించాలని కెవిపిఎస్ నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ పాలేరు డివిజన్ నాయకులు ఉసికెల నాగరాజు,కొలికపొంగు వెంకటనారాయణ కూసుమంచి మండల అధ్యక్షుడు మామిడాల ఉపేందర్, మండల కార్యదర్శి గోపి, జానకి రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఊపిరితిత్తుల వ్యాధులకు శస్త్రచికిత్స లేకుండానే అత్యాధునిక చికిత్స

- యశోద హాస్పిటల్స్
- ఆధునిక 'ఇంటర్వెన్షనల్ పల్మనాలజీ'తో కోత లేకుండానే వ్యాధుల నిర్ధారణ, చికిత్స సాధ్యం
- అందుబాటులోకి ఎండోబ్రాంకియల్ అల్ట్రాసౌండ్, అడ్వాన్స్డ్ బ్రాంకోస్కోపీ సేవలు
- ఖమ్మం ప్రజలకు అవగాహన కల్పించిన మలక్‌పేట్ యశోద వైద్య నిపుణులు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** గతంలో ఊపిరితిత్తుల క్యాన్సర్,శ్వాసనాళాల అవరోధం, ఊపిరితిత్తుల్లో నీరు చేరడం, దీర్ఘకాలిక దగ్గు, రక్తంతో దగ్గు మరియు తీవ్రమైన శ్వాసకోశ వ్యాధుల నిర్ధారణ, చికిత్స కోసం పెద్ద శస్త్రచికిత్సలు (ఆపరేషన్లు) అవసరమయ్యేవి. కానీ, వైద్య సాంకేతికతలో విప్లవాత్మక మార్పులు రావడం వల్ల ఇప్పుడు 'ఇంటర్వెన్షనల్ పల్మనాలజీ' (ఇంటర్వెంషనల్ పులమోన్నాలజీ ) ద్వారా శరీరాన్ని ఎక్కడా కోయకుండా, అత్యల్ప గాయాలతోనే క్లిష్టమైన ఊపిరితిత్తుల వ్యాధులను గుర్తించి సమర్థవంతంగా చికిత్స చేయడం సాధ్యమవుతోందని హైదరాబాద్, మలక్‌పేట్ లోని యశోద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ వైద్యులు వెల్లడించారు.ఇంటర్వెన్షనల్ పల్మనాలజీ అంటే ఏమిటి, ఇది శ్వాసకోశ వైద్యశాస్త్రంలో ఒక అత్యాధునిక సూపర్ స్పెషాలిటీ విభాగం. ఇందులో ప్రత్యేక బ్రాంకోస్కోప్‌లు, అల్ట్రాసౌండ్ ఆధారిత సాంకేతికత మరియు చిన్న రంధ్రాల (మినీమల్లీ ఇన్వేసివ్) ద్వారా చికిత్సా విధానాలను ఉపయోగిస్తారు.సాంప్రదాయ శస్త్రచికిత్సలతో పోలిస్తే ఇవి అత్యల్ప కోతలతో పూర్తవుతాయి.ఈ సందర్భంగా యశోద హాస్పిటల్స్ కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ పల్మనాలజిస్ట్ డాక్టర్ ప్రణయ్ సాయి చంద్రగిరి,ఎం.డి., డి.ఎం. (ఎయిమ్స్ న్యూఢిల్లీ) మాట్లాడుతూ దీర్ఘకాలిక దగ్గు,శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, రక్తంతో దగ్గు వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకూడదు. అడ్వాన్స్డ్ బ్రాంకోస్కోపీ, మెడికల్ థొరాకోస్కోపీ, ఎయిర్‌వే ఇంటర్వెన్షన్స్ ద్వారా ప్రాణాంతక వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించవచ్చు. దీని వల్ల రోగికి తక్కువ నొప్పితో,ఆసుపత్రిలో ఎక్కువ రోజులు ఉండాల్సిన అవసరం లేకుండానే వేగంగా కోలుకునేలా చికిత్స అందించవచ్చు.**అందుబాటులో ఉన్న అత్యాధునిక వైద్య సేవలు:** ఎండోబ్రాంకియల్ అల్ట్రాసౌండ్ ఊపిరితిత్తుల క్యాన్సర్ నిర్ధారణ మరియు స్టేజింగ్.అడ్వాన్స్డ్ ఫ్లెక్సిబుల్, రిజిడ్ **బ్రాంకోస్కోపీ:** శ్వాసనాళాల్లో గడ్డలు, అవరోధాల తొలగింపు.ఎయిర్‌వే స్టెంటింగ్, క్రయోథెరపీ,ఎలక్ట్రోకాటరీ: శ్వాసనాళాల పునర్నిర్మాణ చికిత్సలు. ప్లూరల్ ఇంటర్వెన్షన్స్,మెడికల్ థొరాకోస్కోపీ: ఊపిరితిత్తుల చుట్టూ పేరుకునే ద్రవాన్ని సురక్షితంగా తొలగించడం.బ్రోంకోస్కోపిక్ లంగ్ వాల్యూమ్ రిడక్షన్ తీవ్రమైన ఎంఫిసీమా రోగులకు ప్రత్యేకం.ఇమేజ్ గైడెడ్ బయాప్సీలు.చికిత్స అందించే ప్రధాన సమస్యలు,ఊపిరితిత్తుల క్యాన్సర్ & ఛాతీలో లింఫ్ గ్రంథుల వాపుదీర్ఘకాలిక దగ్గు & తీవ్ర శ్వాసకోశ అవరోధం పదేపదే వచ్చే ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్లు ఊపిరితిత్తుల చుట్టూ నీరు చేరడంఎంఫిసిమా మరియు ఇతర క్లిష్టమైన శ్వాసకోశ వ్యాధులు **రోగులకు కలిగే ప్రయోజనాలు:** పెద్ద శస్త్రచికిత్సల (ఆపరేషన్) అవసరం తప్పుతుంది.నొప్పి, కాంప్లికేషన్లు (సంక్లిష్టతలు) చాలా తక్కువ.వేగంగా కోలుకుని, తక్కువ రోజుల్లోనే డిశ్చార్జ్ కావచ్చు.వృద్ధులు, ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి కూడా ఎంతో సురక్షితం.

**యాజమాన్యం స్పందన:** యశోద హాస్పిటల్స్ డైరెక్టర్ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ కె. శ్రీనివాసరెడ్డి, మరియు అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర మాట్లాడుతూ – తమ మలక్‌పేట్ యశోద హాస్పిటల్‌లో అత్యాధునిక బ్రాంకోస్కోపీ సూట్, మెడికల్ థొరాకోస్కోపీ, ఇమేజింగ్ సదుపాయాలతో ప్రపంచ స్థాయి వైద్య సేవలను అందుబాటులోకి తెచ్చామని తెలిపారు.అనుభవజ్ఞులైన నిపుణులు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రోగులకు అత్యుత్తమ సేవలు అందించడమే తమ ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు.

## చిమ్మపూడి చెరువు పరిసరాల్లో ఈత మొక్కలు నాటిన అధికారులు



**రఘునాధపాలెం ప్రజా జ్యోతి** చిమ్మపూడి గ్రామంలో చెరువు పరిధిలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా మంగళ వారం భారీ స్థాయిలో ఈత మొక్కల నాటడం చేపట్టారు. ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో సహకారంతో చెరువు కట్ట పక్కన పరిధిలో సుమారు 200 ఈత మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యతను ప్రతి ఒక్కరు తీసుకోవాలని దీంతో భవిష్యత్ తరాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఎక్సైజ్ శాఖ, సిబ్బంది, సీఐ కృష్ణ, ఎస్ ఐ సాయి బాబా, గ్రామ సర్పంచ్ కోటేరు నర్సిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు జోనెపోయిన పాపయ్య, గ్రామ సెక్రెటరీ మాజీ సర్పంచ్ దొంతి సత్యనారాయణ. గౌడ సంఘం మండల నాయకులు బోడపట్ల నాగేశ్వరరావు నాగుల మీర వెంకటరెడ్డి, సత్యనారాయణ కోటి రెడ్డి, విష్ణుమూర్తి నరసయ్య,బాబు,రాజు,యుగేందర్,వీరన్న,వీరేష్ లక్ష్మయ్య, ఉపేందర్,నాగయ్య, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అక్షర దేవాలయానికి 'ఆత్మీయ' వితరణ

- బాలికల గురుకుల పాఠశాలకు సీలింగ్ ఫ్యాన్ వితరణ
- అందించిన ప్రముఖ జర్నలిస్ట్ దుబ్బాకుల శ్రీనివాసరావు

**నేలకొండపల్లి, జూలై 28 ప్రజా జ్యోతి:** 'విద్యాలయం సమాజ నిర్మితికి పునాది... దానికి అందించే చిన్న సాయమైనా ఆ దివ్య జ్యోతిని మరింత ప్రకాశవంతం చేస్తుంది.' ఇదే స్ఫూర్తితో ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలోని తెలంగాణ ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థినుల సంక్షేమం కోసం ప్రముఖ జర్నలిస్ట్ దుబ్బాకుల శ్రీనివాసరావు తన సతీమణి సుజాతతో కలసి తన ఉదారతను చాటుకున్నారు. ఉక్కపోత, దోమల సమస్య నుండి పిల్లలకు ఊరట లభించి, ఆహ్లాదకరమైన వాతావరణంలో చదువుకోవాలనే ఉన్నతమైన కాంక్షతో మంగళవారం ఆయన పాఠశాలకు ఒక సీలింగ్ ఫ్యాన్‌ను వితరణగా అందజేశారు.సమాజంలో మార్పు కోసం నిరంతరం కలం పట్టే జర్నలిస్ట్... ఇలా విద్యార్థినుల కష్టాన్ని గుర్తించి భౌతికసాయం అందించడం పట్ల పాఠశాల యజమాన్యం, విద్యార్థినులు సంతోషం వ్యక్తం చేశారు.

### ››› దాతృత్వాన్ని అభినందించిన ప్రిన్సిపాల్ గంధసిరి లలిత...

పాఠశాల అభివృద్ధిలో భాగస్వామియై, విద్యార్థినుల సౌకర్యార్థం సాయం అందించిన దుబ్బాకుల శ్రీనివాసరావును పాఠశాల ప్రిన్సిపాల్ గంధసిరి లలిత ప్రత్యేకంగా అభినందించి, ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ: "పాఠశాల కేవలం విద్యను మాత్రమే నేర్పే స్థలం కాదు; అది ప్రతి పాప భవిష్యత్తును తీర్చిదిద్దే దేవాలయం అన్నారు. భావి భారత పౌరులుగా ఎదుగుతున్న మన ఆడబిడ్డల భవిష్యత్తు కోసం, పాఠశాల పురోగతి కోసం ప్రతి ఒక్కరూ తమవంతు చేదోడు వాదోడుగా నిలవాలన్నారు. శ్రీనివాసరావు లాగా మంచి మనసుతో ముందుకు వచ్చే దాతల సాయం, విద్యార్థులకు ఎంతో ప్రోత్సాహాన్ని ఇస్తుందన్నారు."అంతేకాకుండా, క్రమశిక్షణే ధ్యేయంగా విద్యార్థినులను తీర్చిదిద్దుతూ వారి శ్రేయస్సు కోసం అహరహం శ్రమిస్తున్న పాఠశాల అధ్యాపకులు, సిబ్బంది, స్కూల్ చైర్మన్, కమిటీ సభ్యులను ప్రిన్సిపాల్ ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.

### ››› కృషి, క్రమశిక్షణతోనే అగ్రస్థానం... దాతలకు పిలుపు!

పాఠశాలకు లభిస్తున్న ఈ ఆత్మీయ ప్రోత్సాహాన్ని పునాదిగా చేసుకుని, గురుకుల విద్యార్థినులు కూడా క్రమశిక్షణతో చదువుకుని రాష్ట్రస్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించి విద్యాకుసుమాలుగా వికసించాలని ఆకాంక్షించారు. విద్యార్థినులను భావి భారత నిర్మాతలుగా తీర్చిదిద్దడంలో అధ్యాపక బృందం మరింత అంకితభావంతో, కష్టపడి నడిపించాలని కోరారు.పాఠశాల మౌలిక వసతుల కల్పనకు, విద్యార్థినుల సమగ్ర వికాసానికి దాతలు, సమాజంలోని శ్రేయోభిలాషులు తమవంతు సహాయ సహకారాలు అందించడానికి ముందుకు రావాలని ఆత్మీయ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ దుర్గ, స్కూల్ చైర్మన్ తంగిరాల నరసింహారావు, గురుకుల కమిటీ మెంబర్ బి. సుధాకర్ పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు.



## ఓల్డ్ లోపెట్టిన ఖాతాలను వెంటనే ఓపెన్ చేయాలి

- భూక్య శివ నాయక్.



**కారేపల్లి, జూలై 28, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోనీ అన్ని రకాల బ్యాంకు మేనేజర్లు పాత అప్పు పేరుతో ఖాతాదారుల ఖాతాలను ఓల్డ్ లో పెట్టారని భూక్య శివ నాయక్ అన్నారు.రైతుల వికలాంగుల, వితంతువుల, ప్రజలు. వందరోజుల పని దిన కూలీల, డ్వాక్రా గ్రూప్ సభ్యుల, సీఎం సహాయ నిధి డబ్బులు. ఇందిరమ్మ గృహ నిర్మాణ సభ్యుల ఖాతాలను పాత బకాయి కింద పెట్టిన ఓల్డ్ నుంచి తీయాలని న్యూ డెమోక్రసీ పార్టీ వైరా ఇన్చార్జి భూక్య శివ నాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం సింగరేణి మండల కేంద్రంలోని ఉమ్మడి మాదారం గ్రామపంచాయతీ రైతులతో శివ నాయక్ మాట్లాడుతూ తక్షణమే అన్ని రకాల బ్యాంకులు రుణాలు మాఫీ చేసుకొని రావాలని అప్పుడే మీ బ్యాంకులో ఖాతా నెంబర్ ని ఓల్డ్ నుంచి తీస్తామని ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఇదే అదునుగా కొంతమంది దళారులు మీ పాత బకాయిని మేం చెల్లిస్తాము లక్ష రూపాయలకు ఐదువేల రూపాయలు కమిషన్ ఇస్తే మీ అప్పులు చెల్లిస్తాము అని దళారులు తీసుకుంటున్నారు .బ్యాంకు ఉన్నత అధికారులు స్పందించి ఓల్డ్ లో పెట్టిన ఖాతాలను పునర్దించి ప్రజలందరికీ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులు ప్రజల తో కలిసి బ్యాంక్ ముట్టడి కార్యక్రమం చేపడతామని రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామని తెలిపారు.

## ఓటరు జాబితా సవరణకు రాజకీయ పార్టీల సహకారం కీలకం



**కల్లూరు, జులై 28 : ప్రజా జ్యోతి** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపట్టిన ప్రత్యేక సత్వర ఓటరు జాబితా సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్--2026) అమలుపై సమీక్ష సమావేశం మంగళవారం కల్లూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ (ఎస్ఐఆర్-- 2026) కార్యక్రమం అమలు పురోగతిని రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. ఇప్పటివరకు చేపట్టిన చర్యలు ప్రస్తుతం కొనసాగుతున్న ఓటరు జాబితా సవరణ ప్రక్రియ ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం చేపట్టాల్సిన కార్యక్రమాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా నిష్పక్షపాతంగా నిర్ణీత గడువులో విజయవంతంగా పూర్తి చేయడానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు సంపూర్ణ సహకారం అందించాలని సబ్ కలెక్టర్ కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటరు జాబితా అత్యంత కీలకమైనదని ప్రతి అర్హుడైన ఓటరు జాబితాలో పేరు నమోదు అయ్యేలా అనార్హుల పేర్ల తొలగింపులో ఎన్నికల అధికారులకు సహకరించాలని సూచించారు. ఈ సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు పలు సూచనలు అభిప్రాయాలను వెల్లడించారు.

## ఛలో హైదరాబాద్ జయప్రదం చేయండి

- సీపీఎస్ ఈయూ జిల్లా అధ్యక్షుడు చంద్రకంటి శశిధర్
- ఎంఈఓ రాయల వీరస్వామి చేతుల మీదుగా
- గోడ పత్రిక ఆవిష్కరణ



**పాలేరు ఆర్. సీ. జూలై28 ప్రజా జ్యోతి** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా పాత పెన్షన్ ను పునరుద్ధరించాలని డిమాండ్ తో ఆగస్టు 23 న టిఎస్ సిపిఎస్ ఈయూ చేపట్టనున్న ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని ఉద్యోగ,ఉపాధ్యాయులు జయప్రదం చేయాలని సిపిఎస్ ఈయూ ఖమ్మం జిల్లా అధ్యక్షులు చంద్రకంటి శశిధర్ పిలుపునిచ్చారు. మంగళవారం కూసుమంచి మండలం కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో మూడు రోజుల ఉపాధ్యాయల శిక్షణ కార్యక్రమం భోజన విరామ సమయంలో వారిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పెన్షన్ అనేది ఉద్యోగికి ఇచ్చే భిక్షం కాదని,తమ హక్కుగా ప్రభుత్వం గుర్తించాలని కోరారు.అనంతరం మండల విద్యాధికారి రాయల వీరస్వామి చేతుల మీదుగా ఆగస్టు 23న చేపట్టిన ఛలో హైదరాబాద్ గోడ పత్రికను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎస్ బాధ్యులు బత్తుల ఉపేందర్, మందుల బిక్షం, ఆవునూరి శ్రీదేవి, పీఆర్టియు బాధ్యులు శీలం ఆంజనేయులు, యుటిఎఫ్ బాధ్యులు మండవ నరసయ్య, టిపిటిఎఫ్ ఉపేందర్ తో పాటుగా నవీన్, రాంబాబు, సాయికుమార్, ఇనపనూరి ముత్తయ్య, నరేష్, రామకృష్ణ, సురేష్, నవ్య, చైతన్య, సాయి లక్ష్మి, చిట్టి, శ్రీలక్ష్మి, రిజ్వాన, తదితర సిపిఎస్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సాయి అన్వేష్ రెడ్డి స్మృతిలో సొసైటీకి 20 కుర్చీల విరాళం



**కల్లూరు, జూలై 28 : ప్రజా జ్యోతి** కల్లూరు మండల పరిధిలోని కొర్లగూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘానికి పేరు వంచ గ్రామ కాంగ్రెస్ నాయకుడు కీసర రవీందర్ రెడ్డి తనయుడు కీ. శే. కీసర సాయి అన్వేష్ రెడ్డి జ్ఞాపకార్థంగా 20 కుర్చీలను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా సంఘం కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు నాయకులు గ్రామస్తులు పాల్గొని కీసర సాయి అన్వేష్ రెడ్డి జ్ఞాపకార్ధ గుర్తుగా సమాజ సేవలో భాగంగా అందించిన విరాళాన్ని సొసైటీ ప్రతినిధులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ బైరెడ్డి నరసింహారెడ్డి, అంకిరెడ్డి కృష్ణారెడ్డి, కీసర శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ నాయకులు కీసర మధుసూదన రెడ్డి, కిరణ్, పూల తేజ, మోహన్, మెంతుల యేసు, సొసైటీ సీఈఓ జి. నవీన్ కుమార్, డైరెక్టర్ శ్రీనివాసరావు, సొసైటీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## దశదిన కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ కాంగ్రెస్ నాయకులు

**చింతకాని జులై 28 ప్రజాజ్యోతి :** మండలం నాగిలిగొండ గ్రామానికి చెందిన కొల్లి సింధు అకాల మరణం చెందడం ఎంతో బాధాకరం.కేవలం 19 సంవత్సరాల వయసులోనే ఈ లోకాని విడిచి వెళ్లిపోవడం ఆ కుటుంబానికి తీరని లోటు అని, దశదిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని,సింధు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి,వారి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని భగవంతుడు ఆ కుటుంబానికి ప్రసాదించాలని కోరుతూ ఓదార్పు మాటలు చెప్పారు.ఈ క్లిష్ట సమయంలో తాము కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పగడాల రాధాకృష్ణమూర్తి, ఉపాధ్యక్షుడు చాట్ల రాజశేఖర్, జోనల్ ఇంచార్జ్ పంది.మురళి, పిఎసిఎస్ అధ్యక్షుడు కొండపల్లి శేఖర్ రెడ్డి,వార్డు మెంబర్ రామకృష్ణ, మాజీ సర్పంచులు కృష్ణారెడ్డి, సురేష్ మరియు మాజీ ఎంపీటీసీ చాట్ల భగవాన్, లక్ష్మయ్య,కృష్ణ, శిల్పరాజు తదితరులు పాల్గొన్నారు.

# సమీకృత మండల కార్యాలయాల నిర్మాణంలో జాప్యం వద్దు

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- ఒకే ప్రాంగణంలో అన్ని ప్రభుత్వ శాఖలు, ప్రజలకు పారదర్శక సేవలందించే దిశగా కీలక ముందడుగు
- నిర్మాణ పనులలో వేగం పెంచి నిర్ణీత గడువు లోపు అందుబాటులోకి తీసుకురావాలి
- తరుణ్ హాట్ లో నిర్మిస్తున్న రూరల్ మండల సమీకృత కార్యాలయ సముదాయ నిర్మాణ మ్యాప్ లను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ప్రజలకు అందుబాటులో ఒకే ప్రాంగణంలో అన్ని ప్రభుత్వ శాఖలు, సకల సౌకర్యాలతో మండల కార్యాలయాల సముదాయ భవన నిర్మాణ పనులను వేగిరంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.మంగళవారం పాలేరు నియోజకవర్గం వరంగల్ క్రాస్ రోడ్ తరుణీహాట్ వద్ద నిర్మిస్తున్న ఖమ్మం రూరల్ మండల సమీకృత కార్యాలయాల సముదాయం పనులను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.జి టు అంతస్తుల ఆధునిక భవనంగా చేపట్టిన కార్యాలయాలకు కేటాయించిన రూమ్ ల పనులు నాణ్యత ను క్షుణ్ణంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. నిర్మాణ పనులలో ఏ లాంటి జాప్యం లేకుండా త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేయాలని,నిర్ణీత గడువు లోగా ప్రజలకు అందుబాటులోకి వచ్చే విధంగా ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకొవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన మొదటి మండల సమీకృత కార్యాలయాల సముదాయం కాబట్టి ఇది వేగంగా పనులను చేయాలని తెలిపారు.ఈ సమీకృత కార్యాలయ సముదాయం ద్వారా ఏదులాపురం మున్సిపాలిటీ,రెవెన్యూ, పంచాయతీరాజ్,వ్యవసాయ,ఉద్యానవన,విద్యుత్, విద్యాశాఖ, శిశు సంక్షేమం,రిజిస్ట్రేషన్, రోడ్లు భవనాలు,నీటి పారుదల, మిషన్ భగీరథ, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం తదితర శాఖల కార్యాలయాలు ఒకే ప్రాంగణంలో పని చేయనున్నాయి. దీంతో ప్రజలు ఒక చిన్న పని కోసం పలుచోట్ల తిరగాల్సిన అవసరం లేకుండా అన్ని ప్రభుత్వ సేవలను ఒకేచోట పొందే అవకాశం కలుగుతుందని వివరించారు. గ్రౌండ్ రెండవ అంతస్తుల వారీగా కార్యాలయాల ఏర్పాటు విశాలమైన సమావేశ మందిరాలు, ఆధునిక కార్యాలయ గదులు, ప్రజల కోసం వేచిచూడే హాల్స్,పార్కింగ్, తాగునీరు, మరుగుదొడ్లు, దివ్యాంగులకు అనుకూల ర్యాంపులు, లిఫ్ట్ తదితర ఆధునిక సౌకర్యాలు ఏర్పాటు చేయనున్నారు.అన్ని శాఖలు ఒకే ప్రాంగణంలో పనిచేయడం వల్ల ప్రభుత్వ అధికారుల మధ్య సమన్వయం మెరుగుపడి, ఫైళ్ల పరిష్కారం వేగవంతం కానుంది.ఈ సమీకృత మండల కార్యాలయ సముదాయం నిర్మాణం పూర్తయిన అనంతరం ఖమ్మం రూరల్ మండల ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువ కానున్నాయి.ప్రజల సమయం, ఖర్చు ఆదా కావడంతో పాటు పారదర్శకమైన,సమర్థవంతమైన పరిపాలన అందుబాటులోకి వస్తుంది.ప్రభుత్వ సేవల నాణ్యతను పెంచుతూ, ప్రజాకేంద్రిత పరిపాలనకు ఈ ప్రాజెక్టు ఆదర్శంగా నిలవనుంది. అలాగే ఖమ్మం రూరల్ మండల అభివృద్ధిలో ఇది మరో కీలక మైలురాయిగా నిలుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మండల తహసీల్దారు, ఆర్ &బీ శాఖ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశంలో ఎస్ క్యూ ఐ సేవలు అభినందనీయం

- ఎస్ క్యూ ఐ లో పాస్టర్ల సంక్షేమమే మా ధ్యేయం
- ఇండియా.బిషప్.రమేష్ బాలన్ వెల్లడి
- బిషప్ లుగా సుందర్ పాల్,డేవిడ్ రాజు ను అభిషేకించిన ఎస్ క్యూ ఐ భారతదేశం బిషప్.రమేష్ బాలన్





**నేలకొండపల్లి, జులై 28 ప్రజా జ్యోతి :** భారతదేశంలో సేవకులు కొరకు ఎస్ క్యూ ఐ సంస్థ మ్యారేజి సర్టిఫికెట్స్ తో పాటు అన్ని విషయాల్లో సహకారంగా ఉంటుందని భారతదేశపు బిషప్ రమేష్ బాలన్ వెల్లడించారు. మండల పరిధిలోని పైనంపల్లి గ్రామంలో కల్వరి ప్రార్ధన మందిరంలో బిషప్. సూరేపల్లి సుందర పాల్ ఆధ్వర్యంలో మంగళవారం 35 మంది పాస్టర్స్ కు మ్యారేజి లైసెన్స్ సర్టిఫికెట్స్ అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాస్టర్ డేవిడ్ రాజు వడ్లమూడి,పాస్టర్ సూరేపల్లి సుందర పాల్ కి దైవ దాసులు సమక్షంలో ఎస్ క్యూ ఐ భారతదేశపు బిషప్ రమేష్ బాలన్,ఇరువురిని ఐదు రాష్ట్రాల బిషప్.జి.ప్రకాశం, తెలంగాణ రాష్ట్ర బిషప్ సామ్యూల్ సన్ సమక్షంలో అభిషేకించి బిషప్ లు గా ఆశీర్వదించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారతదేశంలో ఎస్ క్యూ ఐ సమస్త సేవకుల సంక్షేమం కొరకు పనిచేస్తుందని వెల్లడించారు.సేవకులు సంఘాలలో వివాహాలు జరిపించడానికి ఎస్ క్యూ ఐ ద్వారా మ్యారేజి సర్టిఫికెట్స్ అందిస్తున్నట్లు తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా ఎస్ క్యూ ఐ ద్వారా అందిస్తున్న సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో 35 మంది సేవకులు వివాహాలు చేయుటకు విలువైన సర్టిఫికెట్స్ ను పొందారు.

## ప్రధానితో ముఖాముఖీలో యస్.బి.ఐ.టి. విద్యార్థులు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్వర్ణ భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (యస్.బి.ఐ.టి.) ఖమ్మం విద్యార్థులు మరోసారి విశిష్టమైన గుర్తింపు పొందారు.వికసిత్ భారత్–2047 కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన మై భారత్ కార్యక్రమం ద్వారా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ముఖాముఖి సంభాషించే అరుదైన అవకాశానికి ఖమ్మం జిల్లా తరఫున యస్.బి.ఐ.టి.కి చెందిన 10 మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ అరుదైన అవకాశం విద్యార్థులకు దేశ నిర్మాణంలో యువత పాత్ర, నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యతలు,భారతదేశ అభివృద్ధి దిశగా తమ ఆలోచనలను పంచుకునే గొప్ప వేదికగా నిలిచింది. ఖమ్మం జిల్లా తరఫున ఎంపిక కావడం యస్.బి.ఐ.టి.కి ఎంతో గర్వకారణమని కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా జి. ధాత్రి విద్యార్థులను అభినందిస్తూ, విద్యార్థులు విద్యలోనే కాకుండా సహపాఠ్య, సామాజిక సేవ, నాయకత్వం మరియు జాతీయ స్థాయి కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొనాలని కళాశాల ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తోందన్నారు.ఇటువంటి అవకాశాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి,దేశాభివృద్ధికి తమ వంతు బాధ్యతను గుర్తించేలా చేస్తాయని ఆయన పేర్కొన్నారు. యస్.బి.ఐ.టి.సంస్థ నాణ్యమైన విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధి, పరిశోధన, ఆవిష్కరణలు, పరిశ్రమలతో అనుసంధానం, విలువల ఆధారిత విద్య, సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ, దేశానికి సేవ చేసే ఉత్తమ పౌరులను తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తోందని కళాశాల వైస్ ఛైర్మన్ కె. శ్రీచైతన్య తెలిపారు.ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ డా జి. రాజ్‌కుమార్ అభినందించి తమ విద్యార్థులకు ఈ సదవకాశాన్నిచ్చిన ఖమ్మం కలెక్టర్ దివాకర, జిల్లా యువ అధికారి యమ్. వెంకట్ రాంబాబు కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా ఎ.వి.వి. శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

